మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 14 మే 2024 | పేజీలు 8

- 3 గ్రామాల్లో ఎన్నికల బహిష్కరణ
- కొడంగల్‌లో ఓటు వేసిన సిఎం రేవంత్ రెడ్డి
- ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపి అభ్యర్థులు
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే
- జూన్ 4న ఓట్ల లెక్కింపు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం 7.00 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6.00 గంటల వరకు కొనసాగింది. మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ రెండు పార్లమెంట్ స్థానాలకు జరిగిన పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. చెదురుముదురు సంఘటనలకు కూడా చోటు లేకుండా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పోలింగ్ వేగంగా జరగగా మధ్యాహ్నం సమయంలో మందకొడిగా సాగింది. తిరిగి సాయంత్రం 4.00 నుండి 6.00 గంటల వరకు ఊపందుకుంది. చాలా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి కనబడ్డారు. సాయంత్రం 5.00 గంటల వరకు వచ్చిన

మిగతా 2లో

























# ముగిసిన పోలింగ్


**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు పరిధిలోని ఏడుఅసెంబ్లీ నియోజకవర్గాల్లో సోమవారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.అవాంచనీయ సంఘట నలు ఎక్కడా జరగలేదు. ఒకటిరెండు చోట్ల తప్ప ఇవిఎంల మోరాయింపుకానీ ఓటింగ్‌కు ఇతర సాంకేతిక సమస్యలు తలెత్తలేదు. ఆదివారం రాత్రి వర్షం కురవడంతో సోమవారం ఉదయం వాతావరణం చల్లబడింది. ఉదయం 5గంటలకు మాక్‌పోలింగ్ పూర్తిచేసు కుని నిర్ణీత సమయం 7గంటలకు పోలింగ్ ప్రారంబించారు. ఉదయం మందకోడిగా ప్రారంభమైన పోలింగ్ మద్యాహ్నం వరకు తక్కువ శాతం ఓట్లు పోలయ్యాయి. అనంతరం మద్యాహ్నం నుండి పోలింగ్ శాతం క్రమంగా పెరిగింది. మొదటి రెండు గంటలు ఉదయం 9గంటల వరకు పార్లమెంటు నియోజకవర్గం మొత్తంలో కేవలం 9.81శాతం ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఆతర్వాత 11గంట లకు 27.74శాతం ,మద్యాహ్నం ఒంటిగంటకు 45.15శాతం ,సాయంత్రం 3గంటలకు 57.17శాతం ఐదుగంటలకు 66.21శాతానికి ఓటింగ్ చేరుకుంది. ఐతే పోలింగ్ ముగిసే సమయంవరకు క్యూలైన్‌లో ఉన్న వారికి ఓటింగ్ అవకాశాం కల్గించినట్లు రిటర్నింగ్ అదికారి ఉదయ్‌కుమార్ వెల్లడించారు.

## నాగర్‌కర్నూల్‌లో..

- సాయంత్రం5గంటలవరకు 66.21 శాతం ఓట్లుపోల్
- మైలారం గ్రామంలో పోలింగ్ బహిష్కరించిన గ్రామస్థులు
- అమరగిరిలోనూ బహిష్కరణ నచ్చజెప్పిన అధికారులు
- కంట్రోల్ రూంనుండి రిటర్నింగ్ అధికారి పర్యవేక్షణ


అమరగిరిలో ఓటింగ్ బహిష్కరించిన చెంచులు

● నాగర్‌కర్నూల్ జిల్లా పరిదిలోని అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం మైలారంగ్రామంలో ప్రజలు పోలింగ్‌ను బహిష్కరించారు. గ్రామంలో జరుగుతున్న మైనింగ్‌వల్ల గ్రామానికి ప్రమాదం ఏర్పడిందని వెంటనే దాని అనుమతులు రద్దు చేయాలంటూ గత కొద్దిరోజులుగా గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు. అనుమతులురద్దు చేయకపోతే ఓట్లు వేయబోమంటూ కొద్దిరోజుల క్రితం ర్యాలి నిర్వహించి హెచ్చరించారు.ఐనా అదికారులు చర్యలుతీసుకోకపోవడాన్ని నిరసిస్తూ పోలింగ్ బూత్ వద్దకు ప్రజలు ఎవ్వరూ వెల్లలేదు. చివరికి ఏజంట్లుకూడా లేకపోవడంతో కేవలం పోలింగ్ అదికారులు పోలీసులు మాత్రమే అక్కడ కనిపించారు. ఆర్డీఓ మాధవి గ్రామస్థులకు నచ్చజెప్పేందుకు తీవ్రంగా యత్నించారు. అయినప్పటికి గ్రామస్థులు ఓట్లు వేయడానికి నిరాకరించారు. కాగా సాయంత్రం ఆరు గంటలకు ఆరు ఓట్లు పోలయినట్లు అదికారులు ప్రకటించారు. ఇందులో నలుగురు మహిళలు ఇద్దరు పురుషులు ఉన్నట్లు కూడా అదికారులు వెల్లడించారు. ఐతే పోలింగ్‌బూత్‌లలో ఏజంట్లు లేకుండానే ఓటింగ్ జరిగింది. గ్రామంలో పోలింగ్ జరిగిందంటూ అధికారులు ప్రకటించడాన్ని గ్రామ స్థులు తప్పు బట్టారు. ఓటు వేసినట్లు చెపుతున్న వారుతమ గ్రామస్థులుకారని పక్కనే ఉన్న కొండనాగుల గ్రామానికి చెందిన వారినిపోలీస్ భద్రత మధ్య తీసుకువచ్చి ఓట్లు వేయించుకుని పోలీంగ్ జరిగనట్లు ప్రకటిస్తున్నరని ఆరోపిం చారు. కొల్లాపూర్ నియోజ కవర్గం అమరగిరి చెంచుపెంటలో గతకొద్దిరోజులుగా విద్యుత్ సరఫరా నిలిచి పోయిం దని ఓట్లు వేయబోమంటూ బీష్మించుకు కూర్చు న్నారు. అధికారులువారికి


వెల వెల పోతున్న మైలారం పోలింగ్ బూత్


మైలారంలో పోలింగ్ బహిష్కరించిన గ్రామస్థులు

# ముగిసిన పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం మేరకు మహబూబ్‌నగర్‌లో 68.40%, నాగర్‌కర్నూల్‌లో 66.21% పోలింగ్ నమోదు అయినట్లు తెలుస్తుంది. షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 72.42% అత్యధిక పోలింగ్ నమోదుకాగ మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 63.26% స్వల్ప స్థాయిలో పోలింగ్ జరిగినట్లు అధికారవర్గాలు పేర్కొన్నాయి. ప్రధాన రాజకీయ పక్షాలు అయిన కాంగ్రెస్ బిజెపి, బిఆర్‌యస్ అభ్యర్థులు తమతమ పోలింగ్ బూత్‌లలో ఓటు వేసిన తర్వాత గెలుపుపై ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు. భారీ మేజార్టీతో నెగ్గుతాము అని వారు భరోసాగా ఉన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మూడు గ్రామాల్లో ప్రజలు తమ డిమాండ్ల సాధన కోసం ఎన్నికలను బహిష్కరించారు. మహబూబ్‌నగర్ మండలం ఎదిర గ్రామంలో అమరాజా పరిశ్రమ ఎత్తైయ్యాలని గ్రామస్తులు ఆందోళన చేయగా ప్రభుత్వ వైఖరిని నిరసిస్తు గ్రామస్తులు లోక్‌సభ ఎన్నికలను బహిష్కరించారు. అదేవిధంగా కొల్లాపూర్ మండలం అమరగిరి గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఓటు వేయకుండా నిరసన తెలిపారు. అదేవిధంగా బల్మూర్ మండలం మైలారం గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న మైనింగ్‌ను అరికట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు ఎన్నికలను బహిష్కరించి ఓట్లు వేయలేదు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పోటీలో ఉన్న అభ్యర్థులతో సహా ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో 1931 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 16,82,470 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 8,32,356 ఉండగా మహిళలు 8,53,172 మంది ఉన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో సహా మొత్తం 31 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్‌లో ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనిలో ఉన్న బ్రిలియెంట్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి డికె అరుణలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిఆర్‌యస్ అభ్యర్థి సిట్టింగ్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి మాత్రం తన సొంత గ్రామం నవాబ్‌పేట మండలం గురుకుంట గ్రామంలో ఓటు వేశారు. జిల్లా కేంద్రంలోని నాల్గోవ తరగతి ఉద్యోగుల సంఘ భవనంలో జిల్లా కలెక్టర్ రవి నాయక్ ఓటు వేశారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో కూడా అక్కడి ఎంపి అభ్యర్థులు డా॥ మల్లురవి, డా॥ ఆర్‌యస్ ప్రవీణ్ కుమార్, భరత్ కుమార్ లు తమ తమ ఓటు హక్కును పోలింగ్ కేంద్రాలకు వెళ్ళి సద్వినియోగం చేసుకున్నారు. 7 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో ప్రస్తుత ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాలో ఓటు వేశారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు : లోక్‌సభ ఎన్నికల పోలింగ్ ఎట్టకేలకు ముగిసింది. మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ ఈ రెండు పార్లమెంట్ పరిధిలో జరిగిన పోలింగ్‌లో ఓట్ల లెక్కింపు జూన్ నెల 4వ తేదీన నిర్వహిస్తున్నారు. ఆరోజు ఓట్ల లెక్కింపు తర్వాత అభ్యర్థుల భవిష్యత్తు తేలనుంది.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వనపర్తి ఎంఎల్ఏ



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** మండల పరిదిలోని శేరుపల్లి, వెంకటాపూర్,నాగసానిపల్లి మరియు శ్రీరంగాపూర్ పట్టణ పోలింగ్ కేద్రాలను అలాగే తాటిపాముల వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పాటు... శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని... ఆయా పోలింగ్ కేంద్రాలను సందర్శించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ.... ఈరోజు నిర్వహించినటువంటి నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికలలో...కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకి...,నాయకులకి అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మీ కష్టం నేను ఎప్పుడూ మర్చిపోను..., మిమ్మల్ని గుండెలో పెట్టుకుని చూసుకుంటాను అని మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, శ్రీహరి రాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న గౌడ్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే ఆశన్న, మండల కాంగ్రెస్ నాయకులు ఏం డి వహీద్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈశ్వరన్న, నాగసానిపల్లి ఎక్స్ ఉపసర్పంచ్ వడ్డే కురుమన్న,చిన్న గోవిందు, పరశురాముడు, మరియు అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు... కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్‌లో..

(మొదటిపేజీ తరువాయి)








నచ్చజెప్పి ఓటింగ్‌కుతీసుకు వెల్లారు.

**ఓట్లువేసినప్రముఖులు..** నాగర్‌కర్నూల్ పార్లమెంట్ రిటర్నింగ్ అదికారి జిల్లాకలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ ఆయన శ్రీమతి మహేశ్వరితో కల్సి నాగర్‌కర్నూల్ పట్టణంలోని సంఘమిత్రపాఠశాల బూత్‌నం.115లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ కూచకుళ్లదామోదర్‌రెడ్డి, ఆయన కుమారుడు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి లు స్వగ్రామమైన తూడుకుర్తి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ తన స్వంత గ్రామం అమ్రబాద్ మండలం ఎల్మపల్లిలో, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తలకొండపల్లి మండ లం ఖానాపూర్‌గ్రామంలో మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి నాగర్‌కర్నూల్ సంజయ్‌నగర్ కాలనీలోని పోలింగ్‌బూత్‌లో మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి తన స్వగ్రామం తిమ్మాజిపేట మండలంలోని నేరళ్లప ల్లిలో, గువ్వల బాలరాజు అచ్చంపేటలో, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జయ్‌పాల్ యాదవ్ కద్తాల్ మండలం చల్లంపల్లిలో పార్లమెంట్ అభ్యర్థులు డా.మల్లురవి హైదరాబాద్‌లో బిజెపి అభ్యర్థి పి. భరత్ ప్రసాద్ కల్వకుర్తిలో, బిఆర్ఎస్ అభ్యర్థి అర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తన స్వంత గ్రామమైన అలంపూర్‌లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.



**కంట్రోల్ రూంనుండి పర్యవేక్షణ..** నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూంనుండి కలెక్టర్ రిటర్నింగ్అదికారి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఎస్పీ గౌక్వాడ్ వైభవ్‌రఘు నాథ్ పలు పోలింగ్ బూత్‌లను తిరిగి పర్యవేక్షించారు.

## ప్రశాంతంగా ముగిసిన పార్లమెంటు ఎన్నికలు

### - 72.51 శాతం పోలింగ్ నమోదు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సోమవారం కల్వకుర్తి నియోజకవర్గం లో జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఎన్నికల్లో ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు తావు ఇవ్వకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నారు, కల్వకుర్తిలో 72.51 శాతం పోలింగ్ నమోదు అయినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో శ్రీను నాయక్ వెల్లడించారు, ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రజలు ఉదయం ఏడు గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు, ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఆరు గంటల వరకు ప్రశాంతంగా జరిగినట్లు ఏ ఆర్ ఓ తెలిపారు, సమయం ముగిసినప్పటికీ పోలింగ్ కేంద్రాలలో ఉన్న ఓటర్లకు ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు, ప్రశాంతంగా ఎన్నికలు జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు, ఎన్నికలకు సహకరించిన ప్రజలకు ఏ ఆర్ ఓ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు : మండలంలో 69.37శాతం పోలింగ్

### - ఓటర్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు




**చారకొండ:** మేజర్ న్యూస్ మే 13 మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 17 గ్రామపంచాయతీల్లో మొత్తం 20, 709 ఓటర్లకు గాను 14,366 మంది తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. మొత్తం 69. 37 శాతం పోలింగ్ అయినట్లు తహసీల్దార్ కేసీ ప్రమీల తెలిపారు. ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ,మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, జెడ్పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ లు ఆయా బూతులలో ఓటింగ్ సరళిని పరిశీలించారు. అదేవిధంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్ చారకొండలో తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. పోలింగ్ ప్రశాంతంగా జరుగడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకున్నారు.

## అవుసలి కుంటలో ఆకట్టుకున్న ఆదర్శ పోలింగ్ కేంద్రం




**లింగాల, మేజర్ న్యూస్:** సమస్యాత్మక గ్రామంగా గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న అవుసలి కుంట గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి చేసిన వినూత్న ప్రయత్నం ఫలించి ఓటర్లను గ్రామస్తులను అధికారులకు ఆకట్టుకుంది. గ్రామ కార్యదర్శి చంద్రయ్య పార్టీలకు అతీతంగా యువకులు సహకారంతో పోలింగ్ కేంద్రం వద్ద వివిధ రకాల పూలు, ప్లాస్టిక్ డెకరేషన్, స్వాగతం తోరణాలు రంగవల్లికలు హంగులతో అందంగా ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రశాంతమైన వాతావరణంలో జరిగిన పోలింగ్లో 52 శాతం పోలింగ్ నమోదైనట్లు ఆయన తెలిపారు. ఓటింగ్ శాతం పెంచాలని అవగాహన కల్పిస్తూ బ్యానర్లతో స్వాగతం పలుకుతున్న డెకరేషన్ అందరికీ ఆకట్టుకుంది.

## జల్లాపూర్‌లో ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్



**మానపాడు మేజర్ న్యూస్:** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అన్ని గ్రామాలలో పోలింగ్ అధికారులు ఎన్నికల నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ లోక్‌సభ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎన్ని కలు జరిగే పోలింగ్ బూత్లను సందర్శించారు. అదేవిధంగా జోగులాంబ గద్వాల జిల్లా మనపాడు మండలంలో జల్లాపురం గ్రామంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి వెళ్లిపోయారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లు రవి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి స్థానిక నాయకులతో కలసి సందర్శించారు. పోలింగ్ సరలిని అడిగి తెలుసుకున్నారు, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు, ఆయన వెంట జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, యువ నాయకులు సుభాని, సంతు యాదవ్ దున్న సురేష్, శామీమ్, జిలాని, రవి, నవీన్, కుద్దుస్ రియాజ్, తదితరులు ఉన్నారు.

## ద్విచక్ర వాహనం డికొని యువకునికి తీవ్ర గాయలు



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సోమవారం అన్నసాగర్ గ్రామం లో అపశృతి చోటు చేసుకుంది అదే గ్రామానికి చెందిన వడ్ల నరేందర్ సొంత గ్రామం లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ దగ్గర మిషన్ ఆపరేటర్‌గా పని చేస్తూన్నాడు. ఓటు ముగించుకొని డ్యూటీకి వెళుతు పోలింగ్ కేంద్రం సమీపంలో రోడ్ పక్కన ఆపుకొని బైక్ పై ఉన్న సమయం లో వేరే గ్రామనీకి చెందిన యువకుడు ఎదురుగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి డికోట్టడంతోనరేందర్‌కి తలకి, కాళ్ళకి, చేతులకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమ్మితం స్థానిక యువకులు జిల్లా హాస్పటల్ తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

## కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ మృతి

### - నివాళులు అర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బండారు రాధాకృష్ణ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి చేరుకొనిమృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాధాకృష్ణ మృతి తీరని లోటని ప్రజాసేవ పట్ల చిత్తశుద్ధి ఉన్న నాయకుడని ఆయన కొనియాడారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలని అన్నారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, ఉంగ్లం తిరుమల్ ఉన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటా - ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 31 వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండగా ఉంటానని, రాధాకృష్ణ మృతి తీరని లోటని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఎమ్మెల్యే బాదిత కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ మృతదేహానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాధాకృష్ణ మృతి కుటుంబానికే కాక కాంగ్రెస్ పార్టీకి సైతం తీరని లోటు అని ఆయన సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, స్థానిక కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అసెంబ్లీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు

### - బాలానగర్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పార్లమెంట్ ఎన్నికలు

### - సుమారుగా 75 శాంతం పోలింగ్ నమోదని అధికారుల వెల్లడి

### - ఓటర్లకు ముందస్తు ఓటరు స్లిప్పులు అందించకపోవడంపై పలువురు అసహనం...!



**బాలానగర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బాలనగర్ మండలంలో ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగింది. సోమవారం ఈమెరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు ఎన్నికల ఇంచార్జ్ డిటిసి డీఎస్పీ నర్సింలు మరియు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డితో కలసి బాలానగర్, పెద్దరేవల్లి, గౌతపూర్, మొదంపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. బాలనగర్ మండల కేంద్రంలోని 81వ పోలింగ్ బూత్‌లో వివి ప్యాట్లు కొద్దిసేపు మొరాయించడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. బాలానగర్ గ్రామంలో సంబంధిత సిబ్బంది మరియు రాజకీయ పార్టీల నాయకులు ముందస్తుగా ఓటర్ల స్లిప్పులు ఇవ్వక పోవడంతో సమయం వృధా అవుతుందని పలువురు ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు ఈ విషయాన్ని బాలానగర్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ లను తనిఖీ చేయడానికి వచ్చిన అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ ఓటర్ స్లిప్పులను ఇక్కడే ఉన్న తమ సిబ్బంది అందిస్తారని వాటిని తీసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు, అలాగే మండలంలోని గ్రామాలలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని బాలనగర్ ఎస్ఐ తిరుపాజీ వెల్లడించారు. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి కనబరిచారు. అధికారులు అందించిన సమాచారం ప్రకారం బాలానాగర్ మండలంలో సుమారుగా 75 శాంతం ఓటింగ్ నమోదు అయిందని అధికారులు వెల్లడించారు. మండలంలో అన్ని గ్రామాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు

## పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించిన అడిషనల్ ఎస్పి నాగేంద్రుడు



**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం అడిషనల్ ఎస్పి నాగేంద్రుడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా, సమస్యలున్న పోలింగ్ కేంద్రాల వద్ద అధిక బందోబస్తును పెట్టాలని, పోలీసు అధికారులు పోలీసు కేంద్రాలలో జాగ్రత్తగా ఉండాలని పోలింగ్ స్టేషన్ల వద్ద సౌకర్యాలు, ఎంతమంది ఓటర్లు ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## పోలింగ్ కేంద్రాల వద్దక వృద్ధులు, వికలాంగులకు సహాయం చేస్తున్న పోలీసులు





**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** లోక్ సభ ఎన్నికల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలోని వివిధ పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది. ఓట్లు వేయడానికి వచ్చిన వృద్ధులు, వికలాంగులకు సహాయం చేస్తు పేట పోలీసులు అక్కడున్న ఓటర్ల తో మన్ననలు పొందారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామం లోక్‌సభ ఎన్నికలలో భాగంగా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన బండ్ల రాజశేఖర్‌రెడ్డి ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు హక్కు మన బాధ్యత అని భావించి ఓటు వేయాలి అని ఎలక్షన్ ప్రశాంతంగా జరగాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలంపాడు నరేందర్ రెడ్డి గారు మరియు ర్యాలంపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రంలను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య



**ధరూర్ మేజర్ న్యూస్:** మండలపరిధిలోని పెద్దపాడు,చి న్నపాడు, పార్చర్ల, మన్నాపురం, గుడ్డెందొడ్డి, మల్‌దొడ్డి, ద్యాగదొడ్డి, నెట్టెంపాడు గ్రామాల పంచాయతీలోని బూత్ బూత్ తిరుగుతూ పోలింగ్ సరళి పరిశీలిస్తూ స్థానిక పోలింగ్ ఏర్పాట్లను బూత్ లెవెల్ ఆఫీసర్స్ (%దీూా% ) ఆశ వర్కర్స్, స్థానిక పోలీస్ సిబ్బంది ని అడిగి తెల్సుకుంటున్న మన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య దేశ అభివృద్ధికి, మీ ప్రాంత అభివృద్ధి, మీ పిల్లల భవిష్యత్ అలోచించి ఓటు వేయాలి అని కోరారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ డి.ఆర్.శ్రీధర్, చిన్నపాడు ఆంజనేయులు, తోట రాములు, ఆంజనేయులు, రాములు, సవారన్న, కిష్టప్ప, సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### - రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** యువతి, యువకులు, ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, మనం వేసే ఓటే మన భవిష్యత్ తరాలకు పునాది అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేనా రెడ్డి అన్నారు. వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో శివసేనారెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం ఎందరో త్యాగధనులు వారు తమ ప్రాణాలను అర్పించి, స్వాతంత్ర పోరాటం చేసి సాధించుకున్న ఈ ప్రజాస్వామ్య భారత దేశంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, నిజాయితీపరులకు ఓటు వేసి వారిని గెలిపిస్తే మనం ప్రజలం గెలిచినట్లు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దగూడెం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బావర్చి రెస్టారెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్, మేజర్ న్యూస్:** మఖ్తల్ పట్టణంలోని రాయిచూర్ రోడ్ లో ఉన్న శ్రీ దుర్గా బావర్చి రెస్టారెంట్ ను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం రెస్టారెంట్ ను యజమాని దినేష్ కుమార్, కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. మఖ్తల్ పట్టణం హెూటల్ రంగానికి పేరు గాంచినదని, బావర్చి రెస్టారెంట్ మంచి అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా యజమాని దినేష్ కుమార్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రశాంతం



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండలంలో సోమవారం పార్లమెంటు ఎన్నికల హెూలీ ప్రశాంతంగా జరిగింది మండలంలోని 31 పోలింగ్ కేంద్రాలలో సోమవారం ఉదయం ఏడుగంటలకు ప్రారంభం సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంతంగా ముగిసింది అని మిడ్జిల్ తహసిల్దార్ రాజు నాయక్ తెలిపారు మండలంలో ఎక్కడ కూడా ఈవీఎంలు మొరాయించలేదని ఎలాంటి సమస్యలు తలెత్తలేదని ఆయన తెలిపారు అన్ని పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన తెలిపారు అదేవిధంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పోలింగ్ సరళి వివరాలు ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు

## మండలంలో సుడిగాలి పర్యటన నిర్వహించిన మాజీ మంత్రి



**రేవల్లి మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సుడిగాలి పర్యటన నిర్వహించారు. పలు పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళిని పరిశీలించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులతో పోలింగ్ నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## ముసలయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం



**వంగూరు మేజర్ న్యూస్.** మండల పరిధిలోని ఉల్పర గ్రామానికి చెందిన ఇటీవల మృతి చెందిన ముద్దమల్ల ముసలయ్య కుటుంబానికి అచ్చంపేట అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య సోమవారం 10116 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి పార్టీ పరంగా భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ పాండు ఉషన్న గౌస్ మడేల్ సత్తి కృష్ణ శ్రీను పద్మ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న...

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి సొంత గ్రామం మండల పరిధిలోని జైన తిరుమలాపురంలో తన ఓటు వేశారు అదేవిధంగా కుమారుడు విఐపిసి స్టేట్ కోఆర్డినేటరు డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఓటు వేశారు ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ మెజార్టీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని ఆశ బాగా వ్యక్తం చేశారు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు



### జిల్లా ఎస్పీ

**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ వారి సతీమణి శశికిరణ్‌తో కలిసి కుటుంబ సమేతంగా నారాయణపేట జిల్లా కేంద్రం బీసీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 129లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.





### టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్

**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న కొత్లాబాద్ గ్రామపంచాయతీలోని టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ రాజేంద్రప్రసాద్ గౌడ్ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణలో ఉన్న అన్ని గ్రామాలలో అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.





### మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి

**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఓటు హక్కును వినియోగించుకున్న ఓటరు మహాశయులం దరికీ పేరు పేరుగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సొంత గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలి వచ్చారని ఆయన అన్నారు. మంగంపల్లి గ్రామంలో ఉదయం7 గంటలకే మొదటి ఓటు హక్కును శ్రీనివాస్ రెడ్డి వినియోగించుకున్నారు. పెద్దమందడి మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించిన శ్రీనివాస్ రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఓటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మపల్లి రాఘవేందర్ శెట్టి, సత్యనారాయణ రెడ్డి, ప్రకాష్, హనుమంత్ నాయక్, తదితరులు ఉన్నారు.





### పిఎసిఎస్ చైర్మన్

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న పిఎసిఎస్ చైర్మన్ ల ఫోరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బాదేపల్లి పిఎసిఎస్ చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్.

### ఎంఎస్ఎన్ ఫార్మా అధినేత,

**నవాబ్ పేట మేజర్ న్యూస్..** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తన సొంత గ్రామం గురుకుంట గ్రామంలో ఎంఎస్ఎన్ ఫార్మా అధినేత మన్నే సత్యనారాయణ రెడ్డి, మాజీ టీటీడీ బోర్డు సభ్యులు మన్నే జీవన్ రెడ్డి లు కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వా మ్యంలో ఓటు బాధ్యతాయుతమైందని, అలాంటిది ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ నాయకులు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్

**ఐజ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జోగులంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయి ముఖ్యంగా నూతనంగా ఓటు వచ్చిన యువకులు ఎంత ఉత్సాహంతో, వృద్ధుల సైతం వారివారి ఓట్లను వినియోగించుకున్నారు. వీరికి మున్సిపాలిటీ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. అలాగే ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్ కుటుంబ సమేతంగా తన సొంతూరు ఐజ మండలం లోని చిన్నతంత్రపాడు గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు సాయంత్రం ఐదు గంటలకు జరిగిన పోలింగ్ శాతం గద్వాల్ నియోజకవర్గంలో 72.71,అలంపూర్ నియోజకవర్గం వర్గంలో 71 శాతం నమోదైనటు ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి పేర్కొన్నారు చివరిగా డాక్టర్ మల్లురవి ఐజ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ సరలళిని పర్యవేక్షించారు.



### దేవరకద్ర ఎమ్మెల్యే

**దేవరకద్ర,కౌకుంట్ల మేజర్ న్యూస్ :** స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సతీసమేతంగా తమ స్వగ్రామం దమగ్నాపూర్ గ్రామం 186వ బూత్ లో కుటుంబ సభ్యులతో కలిసి, క్యూ లైన్ లో నిల్చుని ఓటు హక్కు వినియోగించుకున్న దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. అనంతరం మీడియాతో జిఎంఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి భారీ మెజార్టీ తో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కు వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు.



### పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే

**కౌకుంట్ల మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కౌకుంట్ల మండలంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, స్థానిక నాయకులను అడిగి పోలింగ్ సరళిని తెలుసున్న దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు ,రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



### కొన్నూరులో ఓటు హక్కును వినియోగించుకున్న బిఆర్ఎస్ నాయకులు

### 75.19 శాతం ఓటింగ్ నమోదు

### ఓటు హక్కును వినియోగించుకున్న17 332 మంది ఓటర్లు

**మదనాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొన్నూరు గ్రామంలో సోమవారం బిఆర్ఎస్ నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ గ్రామ స్తులతో కలిసి పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కు ప్రాధాన్యత వివరిస్తూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలో 23,518 ఓటర్లకు గాను 17332 ఓట్లు పోలినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు ఇందులో పురుషులు 8765. మహిళలు 8546. కాగా 75.19 శాతం ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు

# ఓటు హక్కును వినియోగించుకున్న

**ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి**



**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** పార్లమెంటు అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి తన స్వగ్రామం గురుకుంటలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటు బిఆర్ఎస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గత పదేళ్లుగా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబాలకు చెందాయి ఎన్నో రకాల అభివృద్ధి కోసం కృషి చేసారు కాబట్టి ప్రజలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తారని ప్రజలకు ఎంపీ అభ్యర్థి మన్నెం శ్రీనివాస్ రెడ్డి కోరారు. ఈ పాలమూరు నుండి మరోసారి పార్లమెంటుకు పంపిస్తారని ఆ నమ్మకం ఈ ప్రాంతం ప్రజల మీద ఉందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రవిందర్ రెడ్డి పీఏసీఎస్ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు రాంప్రసాద్ ప్రతాప్ చెన్నయ్య బోర్నండి శ్రీనివాస్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**







**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ స్టేషన్ 119లో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్పీ రక్షిత కె.మూర్తి. వనపర్తి పట్టణం మర్రికుంటలోని 165వ పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు వజ్రాయుధం అని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే వారు నిబంధనలు పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి సహకారించాలని ఆమె కోరారు. ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ వనపర్తి పట్టణం మర్రికుంటలోని 165/78 పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

**కలెక్టర్**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పట్టణంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయం సమీపంలో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ భవనంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జి.రవినాయక్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం జిల్లాలో పోలింగ్ సరళిని పరిశీలించారు.

**ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే**





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా సోమవారం నియోజకవర్గ పరిధిలోని తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో ఓటు హక్కును వినియోగించు కున్నారు, మాజీ మంత్రి చిత్తరంజన్ దాసు కుటుంబ సభ్యులతో కలిసి కల్వకుర్తి పట్టణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు, జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి ఆమనగల్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు, అదేవిధంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజవర్గ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు పౌరుని హక్కు అని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

**గద్వాల్ మార్కెట్ యార్డు మాజీ చైర్‌పర్సన్ బండ్ల లక్ష్మీదేవి చంద్ర శేఖర్ రెడ్డి**



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల లక్ష్మీదేవి చంద్ర శేఖర్ రెడ్డి ధరూర్ మండలం లో బూత్ నెంబర్ 57 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా లోని ఓటు హక్కు కలిగిన ప్రజలందరూ తమ విలువైన ఓటు హక్కును సకాలంలో వెళ్లి వినియోగించు కోవాలని విజ్ఞప్తి చేశారు. మేము ఓటు హక్కు వినియోగించుకున్నాము మీరు కూడా మీ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వదినియోగం చేసుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు ఒక హక్కే కాదు ఒక ఆయుధం కూడా ప్రతి ఒక్కరూ తమ ఓటు వేయాలని ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అని తెలిపారు.

**ఎమ్మెల్యే మేఘారెడ్డి దంపతులు**



**పెద్దమందడి, మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలం ఆయన స్వంత గ్రామమైన మంగంపల్లి లో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎంతో చురుకుగా పని చేసి తన గెలుపుకు కృషి చేసిన వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంపీ ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహంతో పని చేశారని అందుకు ప్రతి కార్యకర్తకు పేరు పేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సారి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో 50 నుంచి 60వేల మంది ఓటర్లను నేరుగా కలిసి చేతి గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 ఎంపీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. విలేకర్ల సమావేశంలో మంగంపల్లి మాజీ సర్పంచ్ తూడి శారద, మండల సమన్వయ కర్త తూడి శ్రీనివాస్ రెడ్డి, తూడి ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**ఎమ్మెల్యే**



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సతీసమేతంగా పద్మావతి కాలనీలో గల పోలింగ్ స్టేషన్ నెంబర్ 103, ప్రతిభ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్ళి పార్లమెంటు ఎన్నికల్లో తన ఓటుహక్కును సోమవారం వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కు వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు

**ఓటు హక్కు అందరి బాధ్యత : జడ్పీ చైర్మన్ సరిత**



**మానవపాడు మేజర్ న్యూస్ :** ఓటు హక్కు అనేది అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని గద్వాల జడ్పీ చైర్మన్ సరిత అన్నారు. సోమవారం లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మనపాడు మండలం జల్లాపురం గ్రామంలో పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ లో కుటుంబ సభ్యులతో కలసి జడ్పీ చైర్మన్ సరిత ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటు అనేది ఒక ఆయుధం లాంటిదని ప్రతి ఒక్కరు కూడా ఆ ఓటు హక్కును వినియోగించుకుంటే నే దేశం అభివృద్ధి దిశలో నడుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని నేను నా కుటుంబంతో ఓటు హక్కును వినియోగించుకుని అన్ని మీరు కూడా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

**గద్వాల ఎమ్మెల్యే దంపతులు**



**ధరూర్ మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండల పరిధిలోని బూరెడ్డిపల్లి గ్రామంలో బూత్ నంబర్ 64లో గద్వాల ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి**



**ధన్వాడ మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ధన్వాడ మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి వీరితోపాటు చిట్టెం మాధవరెడ్డి, గాజుల శివకుమార్, చీరాల సుధాకర్ రెడ్డి, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, జుట్ల ఆనంద్ గౌడ్, పెదుమూతి గోపి తదితరులు పాల్గొన్నారు.

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి లక్ష్మారెడ్డి**



**జడ్చర్ల మేజర్‌న్యూస్ :** ప్రలోభాలకు లొంగకుండా, ఎవరు ఎన్ని చెప్పినా వినకుండా, సొంతంగా ఆలోచించి అభివృద్ధి చేసే పార్టీలకే ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ ఆగ్నెస్ పాఠశాలలో పోలింగ్ బూత్ నెంబర్ 178 లో జడ్చర్ల మాజీ ఎమెల్యే లక్ష్మారెడ్డి తన కోడలితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ దేవా ముదిరాజ్, నాయకులు బాదేపల్లి రంజిత్ బాబు, బోయ శ్రీకాంత్, పర్వత రెడ్డి, పరమటయ్య ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎంపీ ఎన్నికలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగినవి 265 బూతులో వివి పట్ ఉదయం 9 గంటల ప్రాంతంలో మొరాయించింది వెంటనే వి వి పట్ తొలగించి కొత్తది ఏర్పాటు చేశారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి మండలంలో గ్రామాల్లో సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు మండలంలో 18,435 ఓట్లు పోలు అయినట్లు అధికారులు ద్వారా తెలిసింది. గోపాల్పేటలో 68 శాతం గోపాలపేట మండల కేంద్రంలో 68 శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు తెలిపారు 5 529 ఓట్ల గాను 3 763 ఓట్లు పోలు అయినట్లు తెలిపారు.

## బందోబస్తును పరిశీలించిన జిల్లా




**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గుడ్డందొడ్డి గ్రామంలో పోలింగ్ కేంద్రంలో పోలీస్ బందోబస్తు ను పర్యవేక్షించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించిన జిల్లా ఎస్పీ రితిరాజ్ ఎలక్షన్ ప్రశాంతంగా జరగాలని సూచించారు

## వటపర్లపల్లి పోలింగ్ బూత్ వద్ద

### - ఓటర్ల పై దాడి చేసిన తేనెటీగలు
### - సుమారు 25 పై డాడి నలుగురికి తీవ్ర గాయాలు
### - అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు





**అమ్రాబాద్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం వట్వర్లపల్లి గ్రామంలోని పోలింగ్ బూత్‌కు 100 మీటర్ల దూరంలో ఉన్న ఓటర్లపై తేనెటీగల దాడి చేశాయి. ఒక్కసారిగా ఓటర్లందరూ పరుగులు తీశారు. ఈ క్రమంలో సుమారు 25 మందిపై తేనెటీగల దాడి చేశాయి. గాయపడ్డ వారిని స్థానిక పిహెచ్సిలో చికిత్స నిర్వహించారు. తీవ్రంగా గాయపడ్డ సింధు, మౌనిక, గణేష్, తిరుపతి లను అచ్చంపేట ఆసుపత్రికి తరలించారు. తేనెటీగల దాడిలో గాయపడ్డ వారికి చికిత్స నిర్వహిస్తున్న వటవర్లపల్లి వైద్య సిబ్బంది

## మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతం




**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి అవాంఛ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినవి. మండలంలో 33,167 ఓట్లు ఉండగా అందులో 24167వేల ఓట్లు పోల్ కావడం జరిగింది. పోలైన ఓట్ల శాతాన్ని బట్టి చూస్తే 72.86 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారి కిరణ్మయి తెలిపారు.




**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఉన్న పోలింగ్ బూత్ లలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ముగిసినవి అని తెలిపారు.అన్ని గ్రామాల ప్రజలు కూడా ఎండ వేడికి తట్టుకుని సమన్వయం తో లైన్ లో నిల్చుని తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు.వికలాంగుల కు అధికారులు చక్రాల కుర్చీ సమకూర్చి వారిని ఓటు వేసే అవకాశం కల్పించారు.వృద్ధులను,అనారోగ్యం తో ఉన్న వారిని ఇబ్బంది పడకుండా తగు సౌకర్యాలు కల్పించారు.మండల లో 18,490 ఓట్లకు గాను 11,700(63 %) ఓట్లు పోల్ అయినట్లు అధికారులు తెలిపారు.



**నవాబ్ పేట మేజర్ న్యూస్:** నవాబ్ పేట మండల పరిధిలోని 53 గ్రామ పంచాయతీ లలో ఏర్పాటు చేసిన పార్లమెం టు ఎన్నికల్లో భాగంగా 53 బూతులలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి.మండలంలో అత్యధికంగా కాంగ్రెస్, బీజేపీ పార్టీ లకు ఓటును వేసినట్లు విశ్వసనీయ సమాచారం ఉంది.గత అసెంబ్లీ ఎన్నికల కంటే భిన్నంగా ఈ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.బీఆరెస్ బీజేపీ పార్టీలు ఏకమై కమలానికే ఓటు వేయాలని ఆయా గ్రామాల నాయకులు బహిరంగంగా ప్రచారం చేసినట్లు సమాచారం వస్తుంది.

## కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ మృతి - సంతాపం తెలిపిన రావుల చంద్రశేఖర్ రెడ్డి







**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్, 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపి, రాధాకృష్ణ మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మంచి ప్రజా సేవకున్ని ప్రజలు కోల్పోయారని, విలువలు కలిగిన రాజకీయ నాయకుడు రాధకృష్ణ అని ఆయన కొనియాడారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి వెంట జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ నందిమల్ల శారద, యాదయ్య, బాలయ్య ఉన్నారు.

**_- నివాళులర్పించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి.._** పట్టణంలోని 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ మృతి చెందడంతో ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి సోమవారం రాధాకృష్ణ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన వారికి భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో నందిమల్ల యాదయ్య, భాస్కర్, అబ్దుల్లా తదితరులు ఉన్నారు.

**_- కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ అంత్యక్రియలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి .._**

వనపర్తి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ అంత్యక్రియ ల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని రాధాకృష్ణ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డా. మల్లు రవి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేనారెడ్డిలు కౌన్సిలర్ రాధాకృష్ణ అంత్యక్రియల్లో పాల్గొని ఘన నివాళులర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్న వారిలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, చెన్నారములు, కోళ్ల వెంకటేష్, జానకి రాములు, గడ్డం వినోద్, రాము, కుమార్, రవి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసిస్తున్నారు : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ ఎంపీగా డాక్టర్ మల్లురవి గెలవడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసిస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని జిఎస్ఆర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రాంత వాసి అని, ఆయన ఇచ్చిన వాగ్దానాలు తూచా తప్పకుండా అమలు చేస్తారన్న నమ్మకంతోనే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించారని, ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ఆయన పేర్కొన్నారు, పేదల సంక్షేమం, రైతుబంధు పడవని అసత్య ప్రచారం చేసిన ప్రతిపక్షాలకు రైతుబంధు డబ్బులు వేసి వాళ్ళ నోళ్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూయించారని పేర్కొన్నారు, రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని, అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవుతుందన్నారు, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండో స్థానం కోసం పోటీపడుతున్నాయని ఎద్దేవ చేశారు, అనంతరం టిపిసిసి అధికార ప్రతినిధి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నిన ఓటర్లు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై రాష్ట్ర ప్రజలకు నమ్మకం ఉన్నదని బాలాజీ సింగ్ అన్నారు, మల్లు రవి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు, అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ ఇందిరా శోభన్ మాట్లాడుతూ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంటు ఎన్నికల్లో కూడా మార్పు కోరుకున్నారని ఆమె స్పష్టం చేశారు, ఎన్నికల్లో ప్రతిపక్షాలను ఓటర్లు నమ్మే స్థితిలో లేరని కాంగ్రెస్ వైపు ఉన్నారని ఆమె పేర్కొన్నారు, మల్లు రవి గెలుపు తోనే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆమె పేర్కొన్నారు, ఈ సమావేశంలో ఆనంద్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, బాలు నాయక్, రామకృష్ణ, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, సుభాన్ తదితరులు ఉన్నారు.

## 31వ వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### - అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోసి కన్నీటి పర్యంతమైన ఎమ్మెల్యే మేఘారెడ్డి
### - కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఆత్మ గౌరవం కోసం బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చిన గత ఏడాది నుంచి తనతో పాటు తన అడుగులో అడుగు వేసి తనకు అండగా నిలిచిన 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఇటీవల కొంత అనారోగ్యానికి గురైన రాధాకృష్ణ ఆదివారం మృతి చెందడం బాధకరమన్నారు. 31వ వార్డు నుంచి రెండు పర్యాయాలు కౌన్సిలర్‌గా గెలిచిన ఆయన ప్రజల మనిషిగా పిలిస్తే పలికే కౌన్సిలర్‌గా మంచి పేరు సంపాదించాడని , పేదరికంలో ఉన్నప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేయడంలో రాధాకృష్ణ ముందుండేవారని ఆయన మరణం 31వ వార్డు ప్రజలకు తీవ్ర నిరాశ మిగిల్చిందని , తనను తీవ్రంగా కలిచివేసిన సంఘటనగా ఆయన పేర్కొన్నారు. సోమవారం వనపర్తి పట్టణంలో నిర్వహించిన రాధాకృష్ణ అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రాధాకృష్ణ మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి, పాడె మోసి కన్నీటి పర్యంతమయ్యారు. రాధాకృష్ణ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు.


## సీసీ కుంటలో పోలింగ్ ప్రశాంతం : మండలంలో 75% పోలింగ్





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** మండలంలో పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది.సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో 36 పోలింగ్ బూత్ లలో ఓటర్లు ఉదయాన్నే పోలింగ్ స్టేషన్ లకు చేరుకున్నారు .క్యూ లైన్ లో నిలబడి ఓట్లు వేశారు.ఉదయం నుంచి నిలకడగా ఓటింగ్ సరళి కొనసాగింది కొన్ని పోలింగ్ కేంద్రాలలో 12 గంటల తర్వాత నిదానంగా ఓటర్ల సంఖ్య పెరుగుతూ వచ్చింది వయవృద్ధులకు వికలాంగులకు వీల్ చైర్ లో పోలింగ్ కేంద్ర వద్దకు గ్రామపంచాయతీ సిబ్బంది తీసుకెళ్లారు దమగ్నాపూర్ లో ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు ,మాజీ ఎమ్మెల్యే సీత దయాకర్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.వడ్డేమాన్ పోలింగ్ కేంద్రంతో పాటు ఆయా పోలింగ్ కేంద్రాలను శిక్షణ ఐపీఎస్ అధికారి చిత్తరంజన్ పోలింగ్ సరళిని పరిశీలించారు.మండలంలో యువ ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తంగా మండలంలో 75% పోలింగ్ జరిగినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

### డి.పి.ఎస్ పోలింగ్ కేంద్రంలో ఓటేసిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కవిత దంపతులు డివిజన్ పరిధిలోని వైదేహినగర్ డి.పి.ఎస్ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన అమూల్యమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కార్పోరేటర్ లచ్చిరెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వనస్థలిపురంలో ఓటేసిన సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని వనస్థలిపురంలోని సిద్దార్థ స్కూల్ పోలింగ్ కేంద్రంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, దేశ అభ్యున్నతి కోసం చట్ట సభలకు మంచి నాయకులను ఎన్నుకోవడం కోసం దేశ పౌరుల ఏకైక ఆయుధం అయిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సంజయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## వైదేహినగర్‌లో ఓటేసిన ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ వైదేహినగర్‌లోని శ్రీ ఇందు కళాశాల పోలింగ్ బూత్ నెంబర్ 289లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలో ఓటేసిన విద్యార్థిని బెల్లి తేజస్విని



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం ప్రభుత్వ పాఠశాలలోని 322 పోలింగ్ బూత్‌లో కొత్తగా ఓటు వచ్చిన విద్యార్థిని బెల్లి తేజస్విని తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొత్తగా ఓటు వచ్చిన సందర్భంగా వంద కిలో మీటర్ల దూరంలో ఉన్న తన కళాశాల నుంచి వచ్చి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తేజస్విని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడం కోసం చట్ట సభలకు మంచి నాయకులను ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### సాగర్ కాంప్లెక్స్‌లో ఓటేసిన కౌలె జగన్నాథం దంపతులు




వనస్థలిపురం, మేజర్ న్యూస్ః పార్లమెంట ఎన్ని కలను పురస్క రించుకొని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తన సతీమణి వెంకటలక్ష్మితో కలిసి శ్రీపురం కాలనీలోని క్రిష్ణవేణి కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును విని యోగించుకున్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

### మహేంద్రహిల్స్‌లోని అమృత విద్యాలయం పోలింగ్ కేంద్రంలో ఓటువేసిన బి.జె.పి. అభ్యర్థి కె. మాధవి లత



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః

హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బి.జె.పి. పార్టీ అభ్యర్థి కె. మాధవి లత సోమవారం తన ఓటు హక్కును మహేంద్రహిల్స్‌లోని అమృత విద్యాలయంలోగల పోలింగ్ బూత్ నెం.121లో వినియోగించుకున్నారు.

## వనస్థలిపురంలో ఓటు హక్కు వినియోగించుకున్న సామాజిక కార్యకర్త గద్దె విజయ్‌నేత దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికలను పురస్క రించుకొని వనస్థలిపురంలో సామాజిక కార్యకర్త, తెలుగుదేశం పార్టీ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు గద్దె విజయ్‌నేత తన సతీమణి భానుప్రియతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు హక్కును బాధ్యతగా స్వీకరించి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి ఈ సారి కాలనీల వాసులు పెద్ద ఎత్తున తరలి రావడం సంతోషదాయకంగా ఉందన్నారు. ప్రపంచ దేశాలలో మన భారత దేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని, ఈ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి ఎన్నికల్లో స్వచ్ఛందంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని కోరారు.

## ఎఫ్‌సిఐ కాలనీలో ఓటు హక్కు వినియోగించుకున్న కార్పోరేటర్ రాగుల దంపతులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీ పోలింగ్ కేంద్రంలో స్థానిక కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి దంపతులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిదుల పని తీరును ప్రజలు తమ ఓటు తీర్పుతో నిర్ణయిస్తారని ఈ సందర్భంగా కార్పోరేటర్ రాగుల తెలిపారు. ప్రజా ప్రతినిధులను మార్చి వసే శక్తి ఓటుకు ఉందని ప్రజలందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌ను పురస్కరించుకొని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధుయాష్కి గౌడ్‌తో కలిసి వనస్థలిపురం డివిజన్‌లోని పలు కేంద్రాలను సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.

## మారుతీనగర్‌లో ఓటేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి దంపతులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని మారుతీనగర్ కాలనీలో ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డ కమల దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే ప్రజల్లో నమ్మకం ఉందని అందుకోసం పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ అభ్యర్ధి గెలుపు ఖాయమన్నారు.

## గోషామహల్ నియోజకవర్గంలో ఓటు వేసిన స్థానిక ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం జరిగిన ఎన్నికల్లో గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ తన ఓటును మంగళ్‌హాట్ సమీపంలోగల పోలింగ్ కేంద్రంకువెళ్ళి తన ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

## బంజారాహిల్స్ రోడ్ నెం.10లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎస్. ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. ముజీబ్‌హుస్సేనీ సోమవారం తన సతీమణి యాస్మిన్ ఫర్జానా (సీమా ముజీబ్)తోకల్సి సోమవారం బంజారహిల్స్ రోడ్ నెం.10లోగల పోలింగ్ బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### మల్లాపూర్‌లోని ఏం.పి.పి. స్కూల్ సుభాష్‌నగర్ పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న ఎం.బి. కృష్ణా యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం మల్కాజ్‌గిరి పార్లమెంటరీ సెగ్మెంట్‌లో మల్లాపూర్ ఎం.పి.పి. స్కూల్ సుభాష్‌నగర్‌లోగల పోలింగ్ బూత్ నెం.184లో టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణా యాదవ్,సతీమణి,అఖిల భారత యాదవ మహాసభ మల్కాజ్‌గిరి మహిళా అధ్యక్షురాలు ఎం.బి. దుర్గా మాధవి యాదవ్‌లుకల్సి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

### నాంపల్లిలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న బి.ఆర్.ఎస్. ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్‌కుమార్‌గౌడ్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్ న్యూస్ః లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం బి.ఆర్.ఎస్. నాంపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జీ సిహెచ్. ఆనంద్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా తన కూతురు, పార్టీ సీనియర్ నేత ప్రదీప్ అగర్వాల్‌తోకల్సి పోలింగ్ బూత్‌కువెళ్ళి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంనుంచి బి.ఆర్.ఎస్. అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ ఏన్నికల్లో ఘన విజయం సాధించడం తథ్యమని ఆయన జోస్యం పలికారు.

## పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించిన సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్





సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః పార్లమెంట్ ఏన్నికల నేపథ్యంలో సోమవారం ఉదయం సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్ కిందిస్థాయి పోలీసు అధి కారులతోకల్సి బజార్‌ఘాట్-నిలోఫర్ ఆసుపత్రి ప్రధాన రోడ్డు మార్గంలోగల నాంపల్లి లైబ్రరీలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఆయన సందర్శించి, అక్కడి ఏన్నికల ప్రక్రియ తీరును స్వయంగా పరిశీలించారు. ఇదిలా ఉండగా గోషామహల్ నియోజకవర్గంలోని జుమ్మెరాత్‌బజార్ చౌరస్తావద్దగల కమ్యూనిటీహాల్‌లో సోమవారం పోలింగ్ కేంద్రంవద్ద ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరి,క్యూ నిలబడి తమ ఓటును సద్వినియోగం చేసుకున్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
14 మే 2024

# గద్వాల చీరలు ధరించి.. పోలింగ్ విధుల్లో మహిళా సిబ్బంది



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల చేనేత జరీ చీరలు అనగానే మగువలు ఎంతో మక్కువ చూపుతారు. అలాంటి చీరల ప్రత్యేకతను తెలుపుతూ లోక్ సభ ఎన్నికల పోలింగ్ లోను జోగులాంబ గద్వాల జిల్లాలో విధులు నిర్వర్తించే పలువురు మహిళా సిబ్బంది గద్వాల చీరలు ధరించి వాటి ప్రత్యేకతను చాటారు. స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సంతోష్ 8 మంది మహిళలకు ప్రత్యేకంగా నేయించిన గద్వాల చీరలు అందజేయగా సోమవారం వారు వాటిని ధరించి ఎన్నికల విధులు నిర్వహించారు. గద్వాల పురపరిధిలోని జమ్మిచేడు గ్రామంలో ఉన్న మహిళా పోలింగ్ కేంద్రంలో, అలంపూర్ లోని మహిళా పోలింగ్ కేంద్రంలో నలుగురు చొప్పున ఎన్నికల సిబ్బంది గద్వాల చేనేత జరీ చీరలు ధరించి విధులు నిర్వర్తించారు. ఈ చీరల కొంగుపై హెచ్ ఓ పి ఎలక్షన్స్ 2024, జోగులాంబ గద్వాల జిల్లా అని ఆంగ్ల భాషలో అక్షరాలు ముద్రించడం విశేషం. ఈ రెండు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు వచ్చిన మహిళా ఓటర్లను చేనేత చీరలు ధరించిన ఎన్నికల సిబ్బంది ఆకట్టుకున్నారు.

## కనిపించని కార్ గుర్తు



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** స్వల్ప సంఘటన మధ్య ముగిసిన పార్లమెంటు ఎన్నికలు పైపాడు 167వ బూతు దగ్గర రగడ మండల కేంద్రమైన వడ్డేపల్లి తో పాటు పలు గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికలు స్వల్ప సంఘటన మధ్య ముగిశాయి. మండలంలో మొత్తం 27,044 ఓటర్లు ఉండగా, 30 బూతులకు 155 మంది సిబ్బందిని నియమించినట్లు మండల ఎన్నికల అధికారి శ్రీనివాస్ జ్యోసి తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో మహిళా ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్లో పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల దగ్గర ఎలాంటి సంఘటన జరగకుండా శాంతినగర్ సిఐ రత్నం జాగ్రత్త తీసుకున్నప్పటికీ పైపాడు 167 వ బూతు దగ్గర ఓటర్ల ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లోని కార్ గుర్తు కనిపించడం లేదని, ఓటు వేయడానికి వెళ్లిన ఓటర్ చెప్పగా, అక్కడ ఉన్న పోలింగ్ అధికారులు, పోలీస్ అధికారులు వెళ్లి చూడగా ఈవీఎం మిషన్ పై బి.ఆర్.ఎస్ పార్టీ గుర్తుపై, కారు గుర్తుపై పెన్ను మార్కర్ తో దిద్దడం జరిగిందని నిర్ధారణ చేశారు. అక్కడ ఉన్న సమస్యను చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాకు న్యాయం చేయాలని గొడవకు దిగారు. పోలింగ్ అధికారులు వారిపై స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వడంతో పెద్ద ఎత్తున బందోబస్తును పంపించి ఎస్పీ రితిరాజ్ తో పాటు పోలీసు అధికారులు పైపాడు 167 వ బూతుకు చేరుకున్నారు. అక్కడ ఉన్న ఓటర్లను చెదరగొట్టి గొడవ జరగకుండా సర్దుచేశారు. ఈవీఎం ను పరిశీలించి కారు గుర్తుపై పెన్ను మార్కర్ తో ఉన్న సిరాను చెరిపి యధావిధిగా పోలింగ్ జరిపించారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ రితిరాజును విలేకరులు ప్రశ్నించగా కారు గుర్తుపై పెన్నుతో మార్కు దిద్దారని అడగగా అలాంటిది ఏమీ లేదని మాట దాటేశారు. పార్టీ గుర్తు కనిపించడం లేదని ఓటర్లు ప్రశ్నిస్తే ఆ విషయాన్ని పోలింగ్ అధికారులకు అడగమని సజావుగా మాట దాటేసి కార్ ఎక్కి వెళ్ళిపోయారు. పోలీసులతో వాగ్వాదానికి దిగిన మాజీ ఎంపిటిసి. పార్టీ గుర్తుపై ఈవీఎం లోని కారు గుర్తు కనిపించకుండా పెన్ను మార్కర్ దిద్దారని డిఎస్పి తో పాటు సంబంధిత అధికారులతో ప్రశ్నిస్తే బండ బూతులు తిట్టి నన్ను బయటికి తోసేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ఇంతటితో ఆపకుండా మాకు న్యాయం చేసే వరకు మేము ఆగమని ఎన్నికలపై అధికారికి, డిజిపి కి ఫిర్యాదు చేస్తామని ఆయన ఆందోళన చేశారు. మా సమస్యను ఇంతటితో ఆపకుండా 167వ బూతును మళ్లీ రీపోలింగ్ జరిపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు.



# జిల్లాలో ప్రశాంతగా పోలింగ్ : పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్

### - గద్వాల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 72.71% - అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 71%





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. సోమవారం ఉదయం 7 గంటలకు ముందే అనేక మంది ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి, క్యూ లైన్ లో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు గద్వాల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 72.71%, అలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 71% పోలింగ్ జరిగినట్లు చెప్పారు. సాయంత్రం 6:00 గంటల తరువాత ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉండడంతో పోలింగ్ శాతం మరికొంత పెరిగే అవకాశం ఉంది. నగర్ కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలోని గద్వాల, అలంపూర్ సెగ్మెంట్లలో నిర్ణీత సమయానికి అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం. సంతోష్ సైతం ఉదయం వేళలోనే తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్థానిక వేణు కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రము 215 కు చేరుకుని తన ఓటు వేశారు. ఈసందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాట్లను, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఉదయం వర్షం కురిసినప్పటికీని ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉన్నందున ప్రజలు, యువకులు ఎక్కువ శాతంలో ఓటింగ్ లో పాల్గొనాలన్నారు. జిల్లాలో 594 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, గద్వాలలో 34 సెగ్మెంట్లలో, ఆలంపూర్ లో 31సెగ్మెంట్ లను ఏర్పాటు చేసి అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. నాలుగు పోలింగ్ కేంద్రాలలో ఈవీఎం యంత్రాలు మురాయించినప్పటికీ వెంటనే మార్పు చేసి ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన యూత్ మోడల్ పోలింగ్ సెంటర్ ను, జమ్మిచెడ్ లోని మహిళ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని అయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలోని మహిళా పోలింగ్ సిబ్బందికి గద్వాల ప్రాముఖ్యతను తెలియపరిచే విధంగా ప్రత్యేక ఆకర్షణగా గద్వాల పట్టు చీరలను అందజేశారు. ఉదయం 5:30 గంటలకే జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని మాక్ పోలింగ్, పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా సిబ్బందితో కలిసి పరిశీలించారు.

# కలెక్టర్ చొరవతో తొలిసారి ఓటు వేసిన ఆదివాసీ చెంచు గిరిజనులు



**లింగాల, మేజర్ న్యూస్:** లోక్ సభ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం మండలంలో ప్రశాంతంగా జరిగింది. మండలంలో గతంలో 34 చెంచుపెంటల్లో ఏడు పోలింగ్ కేంద్రాలు ఉండగా ఈ ఎన్నికల్లో 6 కేంద్రాలను అదనంగా ఏర్పాటు చేయడంతో 47కు చేరింది. నాగరిక జీవనానికి దూరంగా నల్లమల లోతట్టు అటవీప్రాంతంలో జీవనం సాగిస్తున్న ఆదివాసి చెంచు గిరిజన ఓటర్ల సౌలభ్యం కోసం అదనంగా గతంలో ఏడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండలంలో 30 వేల 904 మంది ఓటర్లు ఉండగా వారిలో మహిళలు 15,623 పురుషులు 15,280 థర్డ్ జెండర్ ఒకరున్నారు. నేడు అధికారుల పర్యవేక్షణ పోలీసుల బందోబస్తు నిఘాల మధ్య పోలింగ్ ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కాగా మొదట్లో అందుకోడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నం ఊపందుకుంది. సాయంత్రం నిర్ణీత గడువు 6 గంటల వరకు పోలింగ్ జరిగింది. డి.ఎస్.పి పర్యవేక్షణలో ఎస్ఐ జగన్మోహన్ పటిష్టమైన పోలీస్ పహారా మధ్య మండలంలో పోలింగ్ సాఫీగా సాగింది. ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్,లింగాల తాసిల్దార్ ఉమ పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తూ ఎన్నికల సిబ్బందికి ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. మొదటిసారి హక్కు పొందిన ఓటర్లు ఓటు వేయడానికి ఆసక్తి కనబరిచారు. మహిళలు పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి క్యూలో నిల్చలేక మరీ ఓపికతో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు సైతం వీల్ చైర్ లో వచ్చి ఓటు వేశారు. కొత్తగా ఓటు కార్డులను జారీ అయిన లిస్టులో పేరు లేకపోవడంతో ఎన్నికల సిబ్బంది వారికి ఓటు వేయడానికి నిరాకరించడంతో నిరాశతో వెనుతిరిగారు. ఓటు అంటే తెలియని నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గిరిజనులు స్వాతంత్ర్యం సిద్ధించి 77 ఏళ్ళు తర్వాత తొలిసారిగా నేటి లోక్ సభ సర్వధిక ఎన్నికల్లో తమ ఓటు హక్కును జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ చొరవతో వినియోగించుకున్నారు. ఓటు హక్కు పై సరైన అవగాహన లేక వసతులు లేక దూర ప్రాంతంలో పోలింగ్ కేంద్రం ఉండడం చేత చాలామంది ఆదివాసి చెంచు గిరిజనులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఆసక్తి చూపేవారు కాదు. కానీ కేంద్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా చొరవ తీసుకొని చెంచు గిరిజనులకు అందుబాటులో మండలంలో ఈర్లపెంట, సంగడి గుండాలు,మేడిమల్కాల తదితర గూడాలతో ఏడు ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో చెంచు గిరిజనులు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొని సంబర రపడ్డారు. చెంచు గిరిజనులు ఓటు వేయడానికి మౌలిక వసతులను కల్పించడం. పట్ల చెంచు గిరిజన హర్షం వ్యక్తం చేస్తూ ఓటు వేయడానికి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్కు చెంచులు కృతజ్ఞతలు తెలిపారు.



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్న్యూస్:** సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలలో జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన వనపర్తి పట్టణంలోని బాలికల హైస్కూల్, కొత్తకోటలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్, మదనాపురం మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్, పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలోని స్కూల్, గణపురం మండలంలోని సోలిపూర్ గ్రామంలో గల హైస్కూల్ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు.

## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757